# బిఎస్ఎన్ఎల్ఇయు ఆంధ్రప్రదేశ్ సర్కిల్

## ఆరేళ్ళ గుర్తింపు కాలంలో సాధించిన విజయాలు మచ్చుకు కొన్ని...

**అ) మేలైన వేతన సవరణ**

ప్రభుత్వరంగ సంస్థల చరిత్రలోనే మొదటిసారిగా అధికారులతో సమానంగా 30% ఫిట్‌మెంట్ సాధించబడింది.

**ఆ) 78.2% డి.ఎ. విలీనం పై హామీ**

బిఎస్ఎన్ఎల్ఇయు 19-20 సెప్టెంబరు 2009లో చేసిన రెండు రోజుల సమ్మె తర్వాత, మొన్నటి 1-2 డిసెంబరు 2010 సమ్మె తర్వాత, బిఎస్ఎన్ఎల్ ఆర్థిక పరిస్థితి మెరుగుపడగానే 78.2% డి.ఎ. విలీనం చేస్తామనీ, ఈ విషయంపై ఇతరత్రా ప్రతిపాదనలు వుంటే ఇవ్వాలనీ మేనేజ్‌మెంట్ పేర్కొంది. అధికారులకు,, నాన్ ఎగ్జిక్యూటివ్స్‌కు 78.2% ఇస్తామన్న హామీని వేతన అగ్రిమెంటులో పేర్కొనటం ద్వారా ఈ అంశం సాధించడానికి మార్గం సుగమం చేసింది బిఎస్ఎన్ఎల్ఇయు.

**ఇ) ప్రతి సంవత్సరం పెరిగే ఇంక్రిమెంటు**

వేతన సవరణలో ఇంక్రిమెంటు పర్సెంటేజీ రూపంలో సాధించడం ద్వారా వేతనాలలో ప్రతి సంవత్సరం పెరుగుదల ఉంటుంది.

**ఈ) వేతన స్కేలు స్పాను పెరుగుదల-స్టాగ్నేషన్ల నివారణ**

ఎన్ఎఫ్‌టిఇ-ఎఫ్ఎన్‌టిఓ ప్రతిపాదనల ప్రకారం వేతన స్కేలు స్పానును 12 సం॥లు తగ్గిస్తామని మేనేజ్‌మెంటు పేర్కొంది. దానివల్ల దాదాపు అందరు ఉద్యోగులకూ స్టాగ్నేషన్లు ఏర్పడి వుండేవి. కానీ బిఎస్ఎన్ఎల్ఇయు కృషి వల్ల స్కేలు స్పాను 21/22 సం॥లకు పెంచ బడింది. తద్వారా స్టాగ్నేషన్లు నివారించబడ్డాయి.

**ఉ) 27.2.2009 నుండి హెచ్ఆర్ఏ పెంపు**

అధికారుల హెచ్ఆర్ఏ 27.2.2009 నుండి పెంచిన దృష్ట్యా నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు కూడా అదే తేదీ నుండి హెచ్ఆర్ఏ పెంచాలన్న బిఎస్ఎన్ఎల్ఇయు డిమాండ్‌ను అంగీకరిస్తూ ఉత్తర్వులు ఇవ్వబడ్డాయి.

**ఊ) ప్రమోషన్లు వచ్చినపుడు 3% ఇంక్రిమెంటు**

అధికారులకు ప్రమోషన్ వచ్చినపుడు వారికి గత సంవత్సరంలో ఇచ్చిన ఇంక్రిమెంటును మాత్రమే ఇచ్చారు. కానీ బిఎస్ఎన్ఎల్ఇయు కృషి వల్ల నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు ఇంక్రిమెంటు రేటు 3% ఇవ్వడం మూలంగా ఎక్కువ ప్రయోజనం వుంటుంది.

**ఎ) 2% స్కిల్ అప్‌గ్రెడేషన్ అలవెన్సు**

నెలకు రూ. 225గా వుండే ఫుడ్ అలవెన్సుకు బదులుగా 2% స్కిల్ అప్‌గ్రెడేషన్ అలవెన్సు రావడం మూలంగా ప్రతి సంవత్సరం పెరిగే అలవెన్సును సాధించాం.

**ఏ) మెటర్నిటీ లీవు**

135 రోజులుగా వుండే మెటర్నిటీ లీవు 180 రోజులకు పెంచబడింది.

**ఐ) 1.1.2007 తర్వాత నియమించబడిన ఉద్యోగులకు వేతన సవరణ అమలుకు కృషి**

1.1.2007 తర్వాత టిటిఏ క్యాడర్‌లో మాత్రమే నియామకాలు జరిగాయి. మరికొన్ని కారుణ్య నియామకాలు జరిగాయి. వీరికి వేతన సవరణ తర్వాత వేతనాలలో తగ్గుదల వచ్చింది. దీనికి తొలగించడానికి 26.11.2010న మేనేజ్‌మెంట్‌తో చర్చలు పురోగమన దశలో వున్నాయి.

**ప్రమోషన్ పాలసీలో ఎన్ఎఫ్‌టిఇ కుట్ర**

ఎన్ఎఫ్‌టిఇ ప్రచురించే 'టెలిలేబర్' జులై 2003 సంచికలో ప్రచురించిన ఉత్తర్వు నెం. బిఎస్ఎన్ఎల్/39.2/ఎస్ఆర్/2003, తేది 7.7.2003 ప్రకారం ఓటిబిపి/బిసిఆర్ స్కీమ్‌ను 1.1.2007 వరకు కొనసాగించాలి. దీని స్థానంలో ఫాస్ట్‌ట్రాక్ ప్రమోషన్ విధానం అమలు చేయాలని ప్రయత్నించింది. ఈ విధానం వల్ల 1.1.2007 నుండి మాత్రమే కొత్త ప్రమోషన్ పాలసీ అమలు చెయ్యాల్సి వుండేది.

### బిఎస్ఎన్ఎల్ఇయు సాధించిన ఎన్ఇపిపిలోని ప్రయోజనాలు

అ) ఇంక్రిమెంటు కలిపి పే ఫిక్సేషన్ చేసే ఎఫ్.ఆర్. 22(1)(ఎ)(1) విధానం అమలు 1.1.2007 తర్వాత ప్రమోషన్ పై 3% ఇంక్రిమెంటు.

ఆ) డిఓటి నుండి బిఎస్ఎన్ఎల్‌లో విలీనమైన ఉద్యోగులకు 4,, 7, 8, 8 సంవత్సరాలకు ప్రమోషను.

ఇ) బిఎస్ఎన్ఎల్‌లో నియామకం పొందిన ఉద్యోగులకు ప్రతి 8 సంవత్సరాలకు ప్రమోషను.

ఈ) డిఓటిలో టిఎస్ఎంగా వుండి, 1.10.2000న ఆర్.ఎం. అయినవారికి ప్రమోషన్ 4 సంవత్సరాలకే ప్రమోషన్ ఇవ్వాలని బిఎస్ఎన్ఎల్ఇయు డిమాండ్ చేసింది. ఈ విషయం డిఓటికి క్లారిఫికేషన్ కోసం పంపబడింది.

ఉ) సుప్రీంకోర్టు తీర్పు వల్ల టైంబౌండ్ ప్రమోషన్లయిన ఓటిబిపి/బిసిఆర్/ఎసిపి ప్రమోషన్లలో ఎస్సీ/ఎస్టీ ఉద్యోగులకు రిజర్వేషన్సు లేవు. అయితే రాజ్యాంగంలోని అన్ని సూత్రాలనూ పాటిస్తామని మేనేజ్‌మెంట్ హామీ ఇచ్చింది. దీని ప్రకారం ప్రమోషన్లలో ఓసి ఉద్యోగుల కంటే ఎస్సీ/ఎస్టీ ఉద్యోగులకు కొన్ని కన్సెషన్లు ఇచ్చారు.

ఊ) 'యావరేజి' సి.ఆర్. ఎంట్రీలు ఎక్కువగా వుండటం వల్ల ఒకవేళ ఏ ఉద్యోగికైనా ప్రమోషన్ రాకపోతే, ఉద్యోగి తన సి.ఆర్. పై అపీలు చేసుకోవచ్చు. ఆ అప్పీలులో సి.ఆర్. ఎంట్రీలపై పునర్విచారణ చేయాల్సి వుంటుంది. కనుక 'యావరేజి' ఎంట్రీలపై ఉద్యోగులు భయపడనక్కరలేదు.

### 1.10.2000 నాటి వేతన అనామలీల సవరణ

1.10.2000 నాడు సిడిఎ నుండి ఐడిఎ వేతన స్కేళ్ళు మార్పు సమయంలో సీనియర్లకి, జూనియర్ల కంటే తక్కువ జీతం వచ్చింది. ఈ వేతన అనామలీల సమస్యను ఎన్ఎఫ్‌టిఇ గుర్తింపులో వున్న సమయంలో మేనేజ్‌మెంట్ తిరస్కరించింది. ఎన్ఎఫ్‌టిఇ ఈ సమస్యను వదిలి వేసింది. బిఎస్ఎన్ఎల్ఇయు గుర్తింపులోకి వచ్చిన తర్వాత ఈ సమస్యపై ఒక కమిటీ వేసి, ఆ కమిటీ నివేదిక ప్రకారం 30.8.2010న కొన్ని క్యాడర్లలోని అనామలీలను 'పర్సనల్ పే'గా పరిగణించాలని ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. మిగతా క్యాడర్ల పై ఉత్తర్వులు త్వరగా ఇప్పించడానికి బిఎస్ఎన్ఎల్ఇయు కృషి చేస్తోంది.

**"మెరుగైన వేతన సవరణ - మేలైన ప్రమోషన్ పాలసీ" సాధించిన బిఎస్ఎన్ఎల్ఇయునే**

**సీరియల్ నెం. 8 వద్ద సెల్ ఫోన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి.**

ఇట్లు

**బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్**

**ఆంధ్రప్రదేశ్ సర్కిల్**

**ఎన్నికల తేది 1-2-2011** **ఎన్నికల గుర్తు - సెల్ ఫోన్**

**8**

**BSNL Employees Union (BSNLEU)**

